ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తావిభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 13-08-2024 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం ఇకపై ప్రతి నెలా మూడు రోజుల పాటు కొనసాగుతుందని రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ప్రకటించారు.
2. తెలంగాణకు పెట్టుబడులను ఆకర్షించడంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దక్షిణ కొరియాలో పర్యటిస్తున్నారు.
3. రాష్ట్రంలో వివిధ విభాగాలలో క్షేత్ర స్థాయి సేవలందిస్తున్న 75 మంది సిబ్బందికి ఎల్లుండి ఢిల్లీలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనే అవకాశం లభించింది.
4. రాష్ట్రంలో ఈరోజు, రేపు ఓ మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

----------

స్వచ్ఛదనం-పచ్చదనం:

రాష్ట్రంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం ఇకపై ప్రతి నెలా మూడు రోజుల పాటు కొనసాగుతుందని రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి అనసూయ సీతక్క చెప్పారు. హైదరాబాద్ నుంచి జిల్లాల అధికారులతో మంత్రి ఈరోజు వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఈ కార్యక్రమాన్ని సమీక్షించారు. స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో గతంతో పోలిస్తే గణనీయ స్థాయిలో పని జరిగిందని మంత్రి అన్నారు. అయితే స్వచ్ఛదనం విషయంలో పనితీరు మరింత మెరుగుపడాలని, ఇందుకోసం మండలాల వారీ సమగ్ర నివేదికలు ఇవ్వాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు అభినందిస్తూ, ఉత్తమ పని తీరును ప్రదర్శించిన వారిని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సత్కరిస్తామని

మంత్రి చెప్పారు. పారిశుధ్యంపై దృష్టిపెట్టాలని, పంచాయితీ ఎన్నికల వరకు అధికారులు ప్రజలకు మరింత అందుబాటులో ఉండాలని సూచించారు. గ్రామ పంచాయితీ అధికారులు ఉదయం కనీసం మూడు గంటలు అందుబాటులో ఉండాలన్నారు.

(MSL)

సీఎం-దక్షిణకొరియా

రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఉన్నతాధికారుల బృందం దక్షిణ కొరియాలో పర్యటిస్తోంది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు దక్షిణకొరియా రాజధాని సియోల్ నగరంలో ఆ దేశానికి చెందిన ఆటోమోటివ్ దిగ్గజం హ్యుందాయ్ మోటార్ కంపెనీ ప్రతినిధులతో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రపంచ దిగ్గజ సంస్థల నుంచి తెలంగాణకు పెట్టుబడులు సాధించడంపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని అన్నారు. హ్యుందాయ్ మోటార్ కంపెనీ తన అనుబంధ సంస్థ హెచ్ఎంఐఈ ద్వారా తెలంగాణలో కార్ టెస్టింగ్ సదుపాయం నెలకొల్పేందుకు పెట్టుబడులు పెట్టాలని ప్రణాళిక రచిస్తోందని తెలిపారు

(డెస్క్)

వేడుకలు-ఢిల్లీ:

రాష్ట్రంలో వివిధ విభాగాలలో క్షేత్ర స్థాయి సేవలందిస్తున్న 75 మంది సిబ్బందికి ఈ సారి దేశ రాజధాని ఢిల్లీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనే అవకాశం లభించింది. విద్యా, వైద్యం, వ్యవసాయం వంటి పలు విభాగాలలో క్షేత్ర స్థాయిలో సేవలందిస్తున్న ఆశా, అంగన్ వాడీ కార్యకర్తలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, రైతు ఉత్పాదక కేంద్రాలు, డ్రోన్ లు ఇలా మొత్తం 75 మందిని పైగా కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. వీరంతా ఎల్లుండి ఢిల్లీ ఎర్ర కోట వద్ద జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనున్నారు. డ్రోన్ దీదిలుగా శిక్షణ పొంది వివిధ విభాగాల్లో సేవలందిస్తున్న 11 మంది, FPO లు 15 మంది, అక్షరాస్యత, పాఠశాల విద్యా రంగాలకు చెందిన మరో 23 మంది సిబ్బంది రాష్ట్రం నుండి ఎంపికయిన వారిలో ఉన్నారు. (MSL)

ఢిల్లీలో జరగబోయే ఈ వేడులకు ఎంపికైన ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలోని గురుకుల పాఠశాల అధ్యాపకురాలు శైలజ, 10వ తరగతి విద్యార్థిని గ్రేషిత ఆనందం వ్యక్తం చేశారు.

(బైట్ విద్యార్థి గ్రేషిత )

ఈ వేడులకు ఆహ్వానం అందుకున్న వారిలో వికారాబాద్ జిల్లా కోట్ పల్లి మండలకేంద్రం లోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మణ చారి , విద్యాం సాయి చరణ్,పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం లో తెలంగాణ మోడల్ స్కూల్ లో పిజిటి వృక్షశాస్త్రం టీచర్ గా పని చేస్తున్న కూర సుజాత ఉన్నారు.

(పీటీసీ, ఖమ్మం, పీటీసీ పెద్దపల్లి, స్ట్రింగర్ వికారాబాద్)

**స్వదేశీ ఉద్యమం**

దేశం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడులకు సిద్ధమవుతున్న సందర్భంగా ప్రజల హృదయాలలో దేశభక్తి భావాన్ని ప్రేరేపించడం, జాతీయ జెండా గురించి అవగాహన కల్పించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో ప్రజలంతా స్వచ్ఛందంగా పాల్గొంటున్నారు. తమ ఇళ్లపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తున్నారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్రోద్యమాన్ని మలుపు తిప్పిన 'స్వదేశీ ఉద్యమం' గురించి తెలుసుకుందాం...

బ్రిటీషు ప్రభుత్వం బెంగాల్ విభజన కోసం చేసిన ప్రకటన పర్యవసానంగా ఈ ఉద్యమం 1905 ఆగస్టు 7న ఈ ఉద్యమం శ్రీకారం చుట్టుకుంది. మొత్తం బెంగాల్ జనాభాను పరిపాలించడం కష్టం అనే కారణంతో జాతీయవాద ఐక్యతను దెబ్బతీసే ఉద్దేశ్యంతో బ్రిటిష్ పాలకులు బెంగాల్‌ను రెండు ప్రావిన్సులుగా విభజించారు. ఈ నిర్ణయాన్ని దేశమంతా తీవ్రంగా వ్యతిరేకించింది. 1905 ఆగస్టు 7వ తేదీన కలకత్తా టౌన్ హాల్‌లో ఏర్పాటైన భారీ బహిరంగ సభ విదేశీ వస్తువుల బహిష్కరణ తీర్మానాన్ని ఆమోదించారు. దీంతో స్వదేశీ ఉద్యమం లాంఛనంగా ప్రారంభమైంది. ఈ ఉద్యమంలో నాయకులు ప్రభుత్వ సేవలు, పాఠశాలలు, కోర్టులు, విదేశీ

వస్తువులను బహిష్కరించాలని స్వదేశీ వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహించాలని భారతీయులకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రభావంతో దేశంలో విదేశీ వస్తువుల అమ్మకం పూర్తిగా తగ్గి, స్వదేశీ వస్తువుల అమ్మకం పెరగడం ప్రారంభమైంది. ఇది అప్పటి భారతదేశ ఆర్థిక స్థితిని పెంచింది. భారతీయులు స్వతంత్రంగా జీవించగలరని బ్రిటిష్ వారికి నిరూపించింది. స్వదేశీ ఉద్యమం దేశ చరిత్రలో ఒక మలుపు. ఇది దేశం ఐక్యతను ప్రదర్శించింది. జాతి పిత మహాత్మా గాంధీ దీన్ని స్వరాజ్యం యొక్క ఆత్మగా అభివర్ణించారు.

(డెస్క్)

హైదరాబాద్-ఐఐటీ ర్యాంక్

నేషనల్ ఇన్ స్టిట్యూట్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ -2024లో హైదరాబాద్ ఐఐటికి జాతీయ స్థాయిలో 8వ స్థానం లభించింది. ఈ మేరకు నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ (ఎన్ బీఏ) రూపొందించిన ర్యాంకింగ్ లను కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నిన్న విడుదల చేశారు. 2008లో కేంద్ర ప్రభుత్వం స్థాపించిన ఎనిమిది IITలలో హైదరాబాద్ ఐఐటీ ఒకటి. 15 సంవత్సరాల స్వల్ప వ్యవధిలో, హైదరాబాద్ ఐఐటి అగ్రశ్రేణి సంస్థల్లో ఒకటిగా మారి ప్రపంచ వ్యాప్త గుర్తింపు పొందింది.

(పీటీసీ, సంగారెడ్డి)

సంపూర్ణత అభియాన్ -భూపాలపల్లి

భూపాల పల్లి జిల్లాలో కేంద్ర సంపూర్ణత అభియాన్ పథకంలో భాగంగా చిన్నారులకు 100 శాతం వ్యాక్సిన్లు అందేలా చర్యలు చేపడుతున్నామని జిల్లా వైద్య అధికారి డాక్టర్ మధుసూదన్ తెలిపారు. ఈ కార్యక్రమం గురించి మధుసూదన్ హనుమకొండ ప్రతినిధి ఆకాశవాణి సౌమ్యతో మాట్లాడుతూ ....

(DMHO మధుసూదన్ సౌండ్ బైట్)

అని అన్నారు.

(పిటి సి హనుమకొండ జిల్లా)

నాగార్జున సాగర్

కృష్ణా నదిలో వరద ఉధృతి తగ్గిపోవడంతో  నాగర్జున సాగర్ తో పాటు శ్రీశైలంలోని అన్నీ గేట్లను మూసివేశారు. వరద నీటి కారణంగా ఈ నెల 5వ తేదీన 8వ తేదీన 26గేట్లు తెరిచి నీటిని విడుదల చేశారు.  నాగర్జున సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 589.20 అడుగులుగా ఉంది. ఎగువన ఉన్న శ్రీశైలంలో కూడా  వరదనీరు తగ్గి పోవడంతో అన్నీ గేట్లను మూసివేసిన అధికారులు కేవలం విద్యుత్ ఉత్పత్తి ద్వారా మాత్రమే నీటిని విడుదల చేస్తున్నారు.

(పిటిసి,నల్లగొండ )

Rain Alert

రాష్ట్రంలో నేడు, రేపు ఓ మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. నిర్మల్, భూపాలపల్లి, ములుగు, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కొత్తగూడెం జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. హైదరాబాద్‌లో ఈ రోజు ఉదయం  భారీ వర్షం కురవడంతో రోడ్లు జలమయం అయ్యాయి.  (డెస్క్)